క్లుప్తంగా

రక్తదాన శిబిరం



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువత

నిడదవోలు: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో నిడదవోలు పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా పోలీస్ అమరవీరులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా నిడదవోలు సీఐ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 50 మంది శిబిరానికి తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తం దానం చేయడం అభినందనీయమన్నారు. సేకరించిన రక్తాన్ని నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేస్తామన్నారు. రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పి.నాగరాజు, ప్రభుత్వ వైద్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

అనంతపల్లిలో బంగారు తల్లుల పలకరింపు

నల్లజర్ల: జగనన్న బంగారు తల్లుల పలకరింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంతపల్లి సచివాలయం–2 పరిధిలోని గర్భిణులు, బాలింతలను పోతవరం పీహెచ్‌సీ డాక్టర్ రాజశేఖర్ పలకరించి పలు జాగ్రత్తలను వివరించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవాలని, తల్లి పాల ఆవశ్యకత, 104 వాహనం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలన్నారు.ఎంపీపీ బంక జయలక్ష్మి, సర్పంచ్ కమలకుమారి, వార్డు సభ్యురాలు ఆరెళ్ల లక్ష్మి, ఏఎన్ఎం గౌతమి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి కనకదుర్గ, నాయకులు పాల్గొన్నారు.

దీపారాధన మండపం బహూకరణ



దీపాల మండపం ప్రారంభిస్తున్న చంద్రరావు దంపతులు

పెరవలి: అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి ఆలయానికి దాతల సహకారం రోజురోజుకి పెరిగిపోతూనే ఉంది. ఈ ఆలయంలో భక్తులకు దీపారాధన చేసేందుకు పడుతున ఇబ్బందులను గుర్తించి రావులపాలెంకు చెందిన దాత మన్యం సూర్య చంద్రరావు, నాగసూర్యకుమారి దంపతులు దీపారాధన మండపాన్ని బుధవారం బహూకరించారు. ఈ మండపాన్ని దాతల చేతుల మీదుగా ప్రాంభించారు. ఈ కార్తిక మాసంలో దీపారాధనకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు రమ్యశ్రీదుర్గ ఎంపిక



నల్లజర్ల: స్థానిక ఎస్ఆర్‌కే కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆర్.రమ్యశ్రీదుర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రాష్ట్రస్థాయి సెపక్‌ట్రా పోటీలలో ద్వితీయ స్థానం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్స్‌పాల్ కండెపు సుబ్రహ్మణ్యం తెలిపారు. రమ్యశ్రీదుర్గను బుధవారం కళాశాల చైర్మన్ కంఠమణి నారాయణ ప్రసాద్, ప్రిన్సిపాల్ కండెపు సుబ్రహ్మణ్యం అభినందించారు.

ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం

నిడదవోలు: ప్రభుత్వ పింఛనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సబ్ ట్రెజరరి అధికారి జి.అప్పారావు అన్నారు. పట్టణంలో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ హాలులో సంఘ అధ్యక్షుడు బలగం అప్పారావు అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ ట్రెజరర్ సమక్షంలో పెన్షన్ బిల్లులు క్లియరెన్స్, లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ, ఆదాయ పన్ను, ఇతర పెండిగింగ్ బిల్స్ క్లీరెన్స్, మినహాంపులు, ఆధార్, పాన్ కార్డు లింకేజీలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జి.రాంబాబు, కీర్తి ఆంజనేయులు, బొజ్జా పాపారావు, విశ్వామిత్ర, ఎస్‌పి షరీఫ్, రామారావు, రంగాచార్యులు, నిర్మల, సమంతకమణి, శ్రీహరి, కృష్ణబాబు, సుబ్రహ్మణ్యం, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమేష్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

నల్లజర్ల: ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాల ఎడ్వైజర్ పి.వెంకటరమేష్‌కు న్యూఢిల్లీ టైమ్స్ గ్రూపు ప్రతిష్టాత్మక అవార్డు అందజేసింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఎడ్యుకేషనలిస్ట్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డును ప్రదానం చేశారు. ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్తమ విద్యను అందించడానికి ఆయన ఇచ్చిన సూచనలు, సలహాలకు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా వైజ్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.అరవింద కుమార్, అధ్యాపక బృందం వెంకటరమేష్‌ను అభినందించారు.

జగన్ మళ్లీ రావాలి.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



దూబచర్లలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని, అందరూ ఆశీర్వదించాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారివెంకట్రావు అన్నారు. దూబచర్ల సచివాలయం–1లో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తాడిగడప బాలయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సెంటర్‌లో పార్టీ జెండా ఎగురవేశారు కార్యక్రమంలో మండల కన్వీనర్ గగ్గరశ్రీనివాస్, సయ్యద్ మునాఫ్, పంది సత్యనారాయణ, బాలాజీ, పిట్టా జాన్‌సుకుమార్, దోవసాయి, కనికెళ్ళ కెనడీ, విల్సన్, గ్రామ కార్యదర్శి బి.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

గోపాలపురం: ప్రతిఒక్కరికీ మేలు జరిగితేనే ఓటు వేయండి అన్న దమ్మున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ అన్నారు. చిట్యాల గ్రామంలో బుధవారం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పోలిరెడ్డి నాగరాజు, నాయకులు పీతల ప్రసాద్‌బాబు, ముచ్చి కర్ల రవి, పెనుగొండ బాలాజీ, గద్దే సత్యనారాయణ, కాకులపాటి శ్రీను పాల్గొన్నారు.

గజ్జరంలో..

తాళ్లపూడి: గజ్జరం గ్రామ సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామంలో పర్యటించి వైఎస్సార్ సీపీ చేపట్టిన అభివృద్ధి పనుల జాబితాను వివరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్‌గండి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు గన్నిన రత్నాజీ, ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, నాయకులు పోశిన శ్రీకృష్ణదేవరాయలు, కొమ్మిరెడ్డి పరశురామారావు, పిట్టా శ్రీనివాస్, నామా ప్రకాశం, సిర్రా గంగారావు, వలంటీరు గృహసారథులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి

దేవరపల్లి: రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న సంక్షేమ పాలనకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎంపీపీ కేవీకే దుర్గారావు కోరారు. దేవరపల్లి గ్రామ సచివాలయం–1 వద్ద ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దుగ్గిన గంగాధర్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు నివాసంలో నాయకులు సమావేశం నిర్వహించి, సహపంక్తి భోజనాల అనంతరం పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మేడిబోయిన గంగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు పల్లికొండ రామలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, మండల మహిళా కన్వీనర్ హైమావతి, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు గ్రామంలో..

చాగల్లు: స్థానిక సచివాలయం–3 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి, చార్టును ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమం పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, మండల వైఎస్సార్ సీపీ గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎస్సీసెల్ నాయకులు గేలం వెంకట్రావు, సచివాలయం కన్వీనర్ ఉయ్యూరి జోషిబాబు, ఉన్నమట్ల బ్రహ్మానందం, ఎస్‌కే పాషా, బొర్రా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

కొవ్వూరు: ఆరికిరేవుల గ్రామంలోను, పట్టణంలో ఔరంగబాద్ సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం సమీపంలో వైఎస్సార్ సీపీ పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం సచివాలయాల్లో లబ్ధిదారులకు ఇప్పటి వరకు చేకూర్చిన లబ్ధి వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డును ఔరంగబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి ఆవిష్కరించారు. వైస్ చైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి, కౌన్సిలర్లు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, చీరా అరుణ తదితరులు పాల్గొన్నారు. ఆరికిరేవుల గ్రామంలో సర్పంచ్ మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలోను కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గృహ సారథు లు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు పాలనకి, జగన్‌మోహన్‌రెడ్డి పాలనకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు.



చిట్యాలలో పథకాలు వివరిస్తున్న ఎంపీపీ వుండవల్లి, మండల పార్టీ కన్వీనర్ నాగరాజు నాయకులు



ఔరంగబాద్‌లో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి



దేవరపల్లిలో అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు

జగనన్నకు అండగా నిలుద్దాం



మోర్త సచివాలయం-2 వద్ద సంక్షేమ, అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన అందిస్తున్న జగనన్నకు మన మంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో మోర్త సచివాలయం–2 వద్ద సర్పంచ్ చిటికెన సుజని, సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని నియోజకవర్గ పరిశీలకుడు చిర్ల రాధయ్య ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రూ.54 కోట్లుతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రాత్రి నాయకులు పల్లెనిద్ర చేశారు. ఈకార్యక్రలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, వైసీపీ గ్రామ అధ్యక్షుడు చిటికెన సూరిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు–1 జానీ నాగలక్ష్మి, 2–వెలిగట్ల రాణి, వైస్ సర్పంచ్ దాపర్తి రాం సందీప్, ఈడ్పుగంటి వెంకట సుబ్బారావు, జుత్తిగ పాపారావు, కట్టా సత్యనారాయణ, అరిగెల శ్రీనివాసు, పాతూరి వెంకట్రావు, పాలంగి సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్ధరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- అజ్జరంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం, శంకుస్థాపన

పెరవలి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు అన్నారు. అజ్జరం గ్రామంలో గురువారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.23 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.80 లక్షలతో నిర్మించనున్న జలజీవన్ మిషన్ పథకంలో వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అజ్జరం గ్రామంలో ఇప్పటి వరకు రూ.3.42 కోట్ల వ్యయంతో రోడ్లు, డ్రైన్లు, నూతన భవనాల వంటివి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గత నాలుగున్నరేళ్ళ పాలనలో రూ.14 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా తాము చెప్పిందే చేశామని, అందుకే ధైర్యంగా మీ ముందుకు వచ్చి మరోసారి ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ఈ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, ప్రతి ఒక్కరూ దీనిని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వీరమళ్ళు సత్యనారాయణ, సర్పంచ్ గార్లపాటి నాగ సుద భూషణం, సురేష్ రెడ్డి, వాసు రెడ్డి, భాస్కరరెడ్డి, నల్లిమిల్లి నాగిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంటలతో దోమల వ్యాప్తి

- జోనల్ మలేరియా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరి



నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జోనల్ మలేరియా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరి

నల్లజర్ల: ఇళ్ల వద్ద ఉండే నీటి నిల్వ గుంటల వల్లే దోమలు ప్రబలే అవకాశం ఉందని జోనల్ మలేరియా అధికారి డాక్టరు సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. నల్లజర్లలో బుధవారం ఆమె పలు ప్రాంతాలను పరిశీలించి 40 ఇళ్ల వద్ద నీటినిల్వ గుంటల్లో నీళ్ల శాంపిల్స్ సేకరించారు. అందులో దోమల లార్వాలు ఎంతశాతం ఉన్నాయనే విషయాన్ని ఆమెతో వచ్చిన టెక్నీషియన్లు పరిశీలించారు. దోమల లార్వాలు ఉన్న ప్రాంతాలను అప్రమత్తం చేసి, రుగ్మతలకు దోమలే కారమని వివరించారు. సబ్‌సెంటర్‌లో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లల ఎంసీపీ కార్డులలో నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలించారు. పీహెచ్‌సీ డాక్టర్లు తెల్లం గంగాధరరావు, మహమ్మద్ సిరాజుద్దీన్‌ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ పనితీరు మరింత మెరుగ్గా ఉండాలని ఆమె సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 'గడప గడపకూ' లో హోమ్ మంత్రి వనిత



ఉండ్రాజవరంలో మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



పెనకనమెట్టలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: అన్నీ వర్గాలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథ కాలు అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పెనకనమెట్ట గ్రామంలోను నాలుగో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిహించారు. మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభి రామారావు,మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, నాయకులు నల్లాకుల సత్యనారాయణ, ఉప్పలూరి సూరిబాబు, వరిగేటి సుధాకర్, తోట రామకృష్ణ, వెంపాటి సురేష్, దొమ్మేరు సర్పంచ్ తానేటి కుమారి, ఇంటి రామకృష్ణ, అక్కాపట్ల రాధాకృష్ణ, అబ్బిశెట్టి వెంకటేశ్వరరావు, పసలపూడి మంగరాజు, పసలపూడి భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో..

ఉండ్రాజవరం: రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఉండ్రాజవరం గ్రామంలో జమ్మిచెట్టు పాలెం, కోత్తపేట, సుబ్బారాయుడు వీధిల్లో బుధవారం సర్పంచ్ మెండే వెంకట్రావు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వం మంచి చేస్తేనే మరలా ఆదరించాలన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వం మీద ప్రతిపక్షాలు చేస్తున్న ఆ సత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రజల కోసం పని చేస్తున్న జగనన్నకు వచ్చే ఎన్నికల్లో అండగా నిలబడదామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, గంటా వెంకన్నబాబు, ఆళ్ల శ్రీను, పాలాటి శరత్ బాబు, చిన్నం సుమన్, మట్టా సూర్యప్రకాష్, దోడ్డా కొండయ్య, వి.అనంతలక్ష్మి, తోంటా సతీష్, గంటా కోటేశ్వరరావు, గ్రామ బీఎస్సార్ శ్రేణులు పాల్గొన్నారు.

క్షేత్రంలో గో ఆధారిత ఉత్పత్తుల స్టాల్ ప్రారంభం

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ద్వారకాతిరుమల గో ఆధారిత ఉత్పత్తుల స్టాల్‌ను దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాథరావు బుధవారం ప్రారంభించారు. ముందుగా పురోహితులు స్టాల్ వద్ద చినవెంకన్న చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఈఓ త్రినాథరావు జ్యోతి ప్రజ్వలన చేసి స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు స్టాల్ యజమాని చేబోలు శరణ్యారాజేష్ శ్రీవారి మెమెంటోను అందించారు. అనంతరం ఈఓ త్రినాథరావు మాట్లాడుతూ శ్రీవారి గోవుల పేడ, మూత్రం ద్వారా తయారయ్యే ఈ ఉత్పత్తులను భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. వాటిని దేవస్థానం సూచించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ స్టాల్‌లో మొత్తం 27 రకాల గో ఆధారిత ఉత్పత్తులను భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. ఆవు పిడకలు, పంచగవ్య షాంపు, గో విభూది, గో మూత్ర ఫినాయిల్, ఆవు పాలకోవా, పంచగవ్య సబ్బు, పళ్ల పొడి, పంచగవ్య ప్రమిద ఇలా అన్నింటిని సహజసిద్ధంగా తయారు చేస్తున్నట్టు చెప్పారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



గోపాలపురం శాఖ గ్రంథాలయంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



మత్తు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తున్న ఏఎస్‌ఐ శ్రీనివాసరావు

ఉండ్రాజవరం: విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి సీహెచ్ సక్సేన రాజు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం గ్రంథ పాలకుడు గుత్తికొండ కృష్ణారావు అధ్యక్షతన పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనను ఎంఈవో సక్సేనా రాజు ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా డ్రాయింగ్ మాస్టర్ బి.శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆకెళ్ళ శ్రీనివాసు, వాడ్రేవు సుందరరావు, ఉండ్రాజవరం ఉన్నత పాఠశాల, మహతి స్కూల్, సుంకవల్లి, గాయత్రి, సెయింట్ పాల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన గనులు గ్రంథాలయాలు

పెరవలి: గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, వీటి ద్వారా విద్యార్థులకు ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చని యూనియన్ బ్యాంక్ మేనేజర్ బి.చైతన్య అన్నారు. మండలంలోని ముక్కామల, పెరవలి, తీపర్రు గ్రామాల్లోని గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైతన్య మాట్లాడుతూ చదువు అనేది పుస్తకం ద్వారానే లభిస్తుందన్నారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. విలేజ్ హెల్త్ సూపర్ వైజర్ వెంకటపతి, ఎ వీ సూర్యనారాయణ, కోపెల్లి పట్టాభిరామ్, మద్దిపాటి సత్యం లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

నల్లజర్ల: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా డాక్టరు బీఆర్ అంబేడ్కర్ శాఖ గ్రంథాలయం నల్లజర్లలో రెండో రోజు ప్రస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేశారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు, రిటైర్డు ఉపాధ్యాయులు ఏఎస్ రావు, రామరాజు, విద్యాకమిటీ చైర్మన్ నీరుకొండ జయకృష్ణ, గ్రంథపాలకురాలు ఏవీ రమణ పాల్గొన్నారు. మధ్యాహ్నం చెస్ పోటీలు జరిగాయి. దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు గ్రామంలో..

చాగల్లు: గ్రామ గ్రంథాలయాల్లో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఆమె గ్రంథాలయాల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారి గద్దే శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎండీవో ఆత్కూరి రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చంద్రవరంలో జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెక్కంటి శ్రీనివాస్, సచివాలయం కార్యదర్శి బి.సుజాత, గ్రంథాలయాధికారి కె.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగం పోటీలు

గోపాలపురం: స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు చదరంగం ఎంతగానో ఉపయోగపడుతుందని గోపాలపురం సర్పంచ్ పైడి శిరీష అన్నారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. లైబ్రేరియన్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు ముద్దన మురళీ, వల్లభని శ్రీరామకృష్ణ, మడిచర్ల గోపీకృష్ణ, శర్వాణి, వెలుగు, సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి

నిడదవోలు: విద్యార్థులు పుస్తకాలు చదివి మంచి పౌరులుగా ఎదగాలని ప్రముఖ సాహితీవేత్త పొన్న కృష్ణబాబు అన్నారు. పట్టణంలో శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, సమాజంలో డ్రగ్స్ కారణంగా ఏర్పడుతున్న అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొన్న కృష్ణబాబు రచించిన సాహిత్య పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కుంచె చినబాబు, కుందుల ప్రభాకరం, శంకరం, గౌరిశంకర్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావొద్దు

కొవ్వూరు: మత్తు పదార్థాలు, ఇతర వ్యాసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులు దూరంగా ఉండాలని కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరిండెంటెండ్ కె.సాయికిరణ్ సూచించారు. పట్టణంలో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో బుధవారం వారోత్సవాల్లో భాగంగా మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి, లలిత గీతాలు, జానపద గీతాల పోటీలు నిర్వహించారు.విద్యార్థులు సీనియర్, జూనియర్ విభాగాల్లో 94 మంది పోటీల్లో పాల్గొన్నారని గ్రంథాలయ అధికారి జీవీవీఎస్ త్రినాథ్ తెలిపారు.



ఉండ్రాజవరంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎంఈవో సీహెచ్ సక్సేన రాజు